మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 29-04-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 189 పేజీలు : 08 వెల : 1 రూపాయి

స్వంత ఇంటితో జీవితంపై భరోసా, సామాజిక హోదా

- విశాఖ నగరంలో లక్షా 24వేల 581 కుటుంబాలకు ఇళ్ల స్థల పట్టాలు
- రాష్ట్రంలో ఫేజ్ - 2 కింద 3 లక్షల 3 వేల 581 గృహ మంజూరు పత్రాలు పంపిణీ
- ఇల్లు లేదని బాధ వద్దు పేదలందరికీ స్వంత ఇల్లు మంజూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి



సబ్బవరం / విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సొంత ఇంటితో జీవితానికి భరోసా, సామాజిక హోదాతో పాటు పిల్లలకు వారసత్వ ఆస్తి ఏర్పడుతుందని ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం గ్రామంలో నవరత్నాలలో భాగంగా పేదలందరికి ఇళ్లు పథకంలో విశాఖ నగరంలో లక్షా 24 వేల 581 కుటుంబాలకు ఇళ్ల స్థల పట్టాలు, రాష్ట్రంలో ఫేజ్-2 కింద 3,03,581 కుటుంబాలకు గృహ మంజూరు పత్రాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ఒక్క గ్రామంలోనే 10,228 ఇళ్లు నిర్మాణమవుతున్నాయన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్, పార్కులు, రోడ్లు తదితర సౌకర్యాలు వస్తాయన్నారు. పాదయాత్ర సమయంలో 25 లక్షల గృహాలకు హామీ ఇచ్చినప్పటికి అంతకు మించి 30 లక్షల 70 వేల గృహాలు ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర, పట్టణ పరిధిలో సెంటు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే

తరువాయి 2లో..

నమూనా గృహాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్, చిత్రంలో మంత్రులు

ఫైలాన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్, చిత్రంలో మంత్రులు

సీఎం జగన్ ఆలోచనల వాస్తవరూపమే జాబ్ మేళాలు

- గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్యం కోసం చర్యలు
- ఆర్టీకేల్లో ఇక ఎనీ టైం మనీ
- ట్విట్టర్ వేదికగా ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో నిరుద్యోగం పూర్తిగా నిర్మూలించేందుకు నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మదిలో మెదిలిన ఆలోచనలకు వాస్తవరూపమే మెగా జాబ్ మేళాలని అన్నారు. తిరుపతి, విశాఖపట్నంలలో నిర్వహించిన

తరువాయి 4లో..

టెన్త్ పరీక్ష పేపర్ల లీకేజీ అవాస్తవం

విజయవాడ: టెన్త్ పరీక్ష పేపర్ల లీకేజీ అవాస్తవమని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. పేపర్లు లీక్ అయినట్లు ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోందన్నారు. తప్పుడు ప్రచారం చేస్తోన్న ఎల్లో మీడియాను చూడొద్దని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులను మనో వేదనకు గురిచేయడం సరికాదన్నారు. ఈ మేరకు మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం (ఏప్రిల్ 27) నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిన్నటి రోజున

తరువాయి 4లో..

శిక్షలు పడుంటే భయం పుట్టేది

అమరావతి: గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో మహిళపై హత్యాచారం దారుణమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. ఈ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ పాలనలో మహిళలు బయటకి రావాలంటేనే భయపడుతున్నారని ఆరోపించారు. దాడికి గురైన ఒక యువతికి న్యాయం చేయాలని పోరాడుతుండగానే ఇంకో మహిళపై అఘాయిత్యం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం బాధిత కుటుంబాలకి మద్దతుగా నిలిచేవారికి నోటీసులు ఇవ్వడం, కేసులు నమోదు చేయడం తాలిబన్ల పాలనని

తరువాయి 4లో..

Star Facilities with Economic Price @999/-

Centrally located with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand

9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

స్వంత ఇంటితో జీవితంపై భరోసా, సామాజిక హోదా

రాష్ట్రంలో 16 లక్షల ఇళ్లు నిర్మాణంలో వున్నాయని, ఇంకా 17 వేల జగనన్న కాలనీలు వస్తున్నట్లు తెలిపారు. 2.60 లక్షల టిడ్కో గృహ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఈ గృహ నిర్మాణానికి 5 వేల 469 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు వివరించారు. పేధలందరికీ ఇళ్ల నిర్మాణాల కారణంగా రాష్ట్ర జిడిపి వృద్ధి రేటు పెరుగుతోందని తెలిపారు. కార్మికులకు 25.92 కోట్ల పని దినాలు కల్పించామని, 30 రకాల వృత్తుల వారికి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. ఇళ్లు మంజూరు కానివారు బాధపడవద్దని వెంటనే గ్రామ సచివాలయానికి వెళ్లి ధరఖాస్తు చేసుకొంటే పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. రు. 2 లక్షల 12 వేల మంది ధరఖాస్తు పెట్టుకోగా ఒక లక్షా 12 వేల మందికి మంజూరు చేసినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో అర్హులైన వారందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. ఇళ్ల నిర్మాణానికి మహిళలలకు బ్యాంకుల ద్వారా పావలా వడ్డీకి రూ.35 వేల రుణం ఇప్పిస్తామన్నారు. దీని వలన గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అవుతాయన్నారు. కాలనీలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కాలనీల్లో తాత్కాలిక గొడౌన్లు ఏర్పాటు చేసి ఇసుక, సిమెంటు, శానిటరీ, తదితరమైనవి ప్రభుత్వమే సరఫరా చేస్తుందన్నారు. 340 అడుగుల గృహంలో ఒక బెడ్ రూం, నివాసం గది, కిచెన్, బాత్రూం, వరండాలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రతీ ఇంటికి రెండు ఫ్యాన్లు, ఎల్ఇడి బల్బులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వాలంటీర్లు ఇంటింటికీ వచ్చి పథకాలు అందిస్తున్నారని తద్వారా అవినీతిలేని వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైనా అక్కా చెల్లెమ్మలకు మంచి చేయడంలో జగనన్న వెనుకడుగు వేయడన్నారు.

పెందుర్తి నియోజకవర్గంలోని సమస్యల పై మాట్లాడుతూ పంచగ్రామాల సమస్యలు ప్రస్తుతం కోర్టులో ఉన్నదని చెప్పారు. తాడి గ్రామ ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుందని, ఆ ప్రాంతానికి రూ. 56 కోట్లు వారం రోజుల్లోనే మంజూరు చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పోలవరం ఎడమకాల్వ ద్వారా శ్రీకాకుళం వరకు గోదావరి నీరు తీసుకువెళతామన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, గృహ మంజూరు పత్రాలు ఆయన పంపిణీ చేశారు. గాజువాక నుండి వచ్చిన మహిళ నాగమణి మాట్లాడుతూ చాలి చాలని జీతంతో పిల్లలుతో జీవనం సాగిస్తున్నామని, అద్దె ఇంట్లో ఉంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

కరోనా సమయంలో ఇంటి యజమాని వచ్చి ఇళ్లు ఖాలీ చేయమని చెప్పేసరికి బాధపడ్డామని, ప్రస్తుతం అటువంటి ఇబ్బందులు కలుగకుండా జగనన్న ఇస్తున్న గృహంలో కుటుంబంతో సంతోషంగా ఉంటామని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చేసిన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల పట్టాలు, గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రెండు మూడు సంవత్సరాలలో పైడివాడ అగ్రహారం మున్సిపాలిటీగా మారబోతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ, పట్టాల పంపిణీకి ల్యాండ్ పూలింగ్, జిల్లా అభివృద్ధిని వివరించారు.

పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గంలో సుమారు 70 వేల కుటుంబాలకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. 2 లక్షల మందికి శాశ్వత గృహాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లు వివరించారు.

నియోజకవర్గంలో ఉన్న పంచగ్రామాల భూ సమస్య, తాడి గ్రామ కాలుష్య సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు జి. సుభద్ర, విఎమ్ఆర్డిఏ ఛైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా కలెక్టర్లు డాక్టర్ ఎ. మల్లికార్జున, రవి శుభాష్, పార్లమెంటు సభ్యులు బివి సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, జి. మాధవి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్ గణేష్, తిప్పల నాగిరెడ్డి, కరణం ధర్మశ్రీ, గొల్ల బాబూరావు,, శెట్టి ఫల్గుణ, కె. భాగ్యలక్ష్మి వాసుపల్లి గణేష్ కుమార్, శెట్టి ఫాల్గుణ, జివిఎంసి కమీషనర్ లక్ష్మీశా, ఎస్పీ గౌతమ్ శాలిని, జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి, అదనపు ఎస్పీ కె. శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



డిశంబరు నాటికి టిడ్కో యిల్లు నిర్మాణం పూర్తి

విశాఖపట్నం : డిసెంబరు నెలాఖరునాటికి టిడ్కోయిళ్లు నిర్మాణాలను దశలవారీగా పూర్తిచేస్తామని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖమంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. గురువారం వి.ఎం.ఆర్.డి.ఎ. కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిడ్కోయిల్లు నిర్మాణాలపై పత్రికలలో వస్తున్న వ్యతిరేఖ వార్తలను ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తప్పుడు కదనాలు వ్రాస్తున్నారని, పదేపదే అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టుటకు ప్రతిపక్షం, కొన్ని పత్రికలు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వం 5లక్షల ఇళ్లు నిర్మాణం చేస్తామని 4.50 లక్షల యూనిట్లకు మాత్రమే టెండర్లు పిలిచి, చివరకు 3,13,832 యూనిట్లకు కుదించిందని, కాని 2019నాటికి లెక్క చూడగా 81 వేల ఇళ్లు మాత్రమే ప్రోగ్రస్ లో ఉన్నాయని తెలిపారు. కట్టని యూనిట్లకు కూడా కేంద్రప్రభుత్వం నుండి నిధులు తీసుకున్నారని అన్నారు. టిడ్కో యిళ్లకు డబ్బులు కట్టిన ప్రతిఒక్కరికి తిరిగి చెల్లంపులు చేస్తామని, బ్యాంకు లోను తీసుకున్నవారి డబ్బులు సుమారు 110కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వం చేపట్టిన టిడ్కో యిళ్ల నిర్మాణాలలో కనీసం పదిశాతం కూడా మౌళిక సదుపాయాలు కల్పించలేదని, 20 సంవత్సరాలలో 7.20 లక్షల రూపాయలు భారం సామాన్యుడిపై మోపే ప్రయత్నం చేసారని అన్నారు. ప్రస్తుతం వాటిని పూర్తి చేయుటకు మౌళికసదుపాయాలు కల్పనకు, నిర్మాణాలకు 5,540 కోట్లు ఖర్చుచేయడం జరిగిందన్నారు. మే నెలకు 40వేలు, జూన్ నెలకు 90 వేలు, సెప్టెంబరు నెలకు 65 వేలు, డిశంబరు 22 నాటికి 62 వేలు చొప్పున మొత్తం 2,62,216 యిళ్లను డిశంబరునాటికి ప్రణాళికా బద్ధంగా పూర్తిచేస్తామని తెలిపారు.

సామాన్యుడి సొంతింటి కల నెరవేర్చుటకు రాష్ట్రప్రభుత్వం 30లక్షల ఇళ్లు మంజూరు చేసిందన్నారు. డిశంబరు నాటికి 16 లక్షల ఇళ్లు పూర్తి చేస్తామన్నారు. టిడ్కోలో 300 చదరపు అడుగుల ఇంటిని సామాన్యులకు ఒక్కరూపాయికే, రిజిస్ట్రేషను పూర్తిచేసి యివ్వడం జరుగుతుందన్నారు. 365 చ.అ. , 430 చ.అ. ఇంటికి 50శాతం సబ్సిడీ యిస్తున్నట్లు మంత్రి తెలియజేసారు.

ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి కులాలకు, మతాలకు, పార్టీల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఇళ్లు లేని వారు సచివాలయంలో ధరఖాస్తు చేస్తుకుంటే 90 రోజులలో మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో టిడ్కో చైర్మన్ జమ్మున ప్రసన్నకుమార్, జివిఎంసి కమీషనరు లక్ష్మీశా, టిడ్కో ఎం .డి. సి.హెచ్. శ్రీదర్, చీఫ్ ఇంజనీరు గోపాలకృష్ణారెడ్డి, ప్రోజెక్టు అదికారి మూర్తి పాల్గొన్నారు.

రామకృష్ణ మఠం నూతన కార్యదర్శి శ్రీ బోధ మయానంద స్వామీజీ ని కలిసిన

వివేకానంద సంస్థ సభ్యులు

త్వరలో యోగా క్లాసులు కూడా నిర్వహిస్తామని తెలియజేసిన స్వామీజీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రామకృష్ణ మఠం నాకు కొత్తగా వచ్చిన నూతన కార్యదర్శి, శ్రీ బోధ మ యానంద స్వామీజీని, వివేకానంద మహిళా సభ్యులు కలిసి, రామకృష్ణ మఠం వారు ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి గల పిల్లలకు ఇద్దరు టీచర్లు నియమించి ఉచిత ట్యూషన్ నిర్వహిస్తున్నారు, అలాగే పదో తరగతి విద్యార్థులు కూడా ఒక టీచర్ నియమించి వారికి విద్యను అభ్యసించే అవకాశం కల్పించమని కలిసి వినతి పత్రం అందజేశారు. తప్పకుండా టీచర్ ని ఏర్పాటు చేసి పదో తరగతి పిల్లలు కూడా ఫ్రీ ట్యూషన్ నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు, అలాగే వారానికి ఒకసారి యోగా టీచర్ ని కూడా నీ నుంచి క్లాసులు కూడా ఏర్పాటు చేస్తామని, కంప్యూటర్ క్లాసులు కూడా ఒక టీచర్ ని అవకాశం ఉంటే ఏర్పాటు చేస్తామని, అని తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద ఆ సంస్థ నిర్వ హిస్తున్న సేవా కార్యక్రమాలను తెలుసుకొని సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, ఉమాదేవి, సుజాత, రత్న పాల్గొన్నారు.

యానాంలో పర్యటించిన విద్యాశాఖ అధికారి

యానాం (విజయభాను న్యూస్) : కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి విద్యాశాఖ డైరెక్టర్ రుద్ర గౌడ్ గురువారం యానం లో పర్యటించారు ప్రైవేట్ పాఠశాల ఫీజు నిర్ధారణ కోసం ప్లీజ్ కమిటీ సమావేశం నిర్వహించారు. అదేవిధంగా విద్యాశాఖ పరమైన అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రైవేట్ పాఠశాలలను ఆయన సంద ర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదు పాయాలను పరిశీలించారు ఈ సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న మిల్క్ బాయిలర్స్ సిబ్బంది తదితర సిబ్బంది ఆయనను కలిసి వినతి పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో...

ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్,గుత్తుల రామారావు, నల్లా నాగబాబు, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

చీఫ్ ఇంజనీర్ తో మల్లాడి భేటీ

యానాం (విజయభాను న్యూస్) : ప్రజా పనుల శాఖ లో పనిచేస్తున్న సి ఎల్ ఆర్ ,ఎన్ ఎమ్ ఆర్ ,ల పదోన్నతి, వేతనాలు సమస్యలు పరిష్కారిం చాలని గురువారం పుదుచ్చేరి చీఫ్ ఇంజనీర్ సత్యమూర్తితో పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు బేటీ అయ్యారు. యానాంకు సంబంధించిన మూడు అంశాలపై చర్చించారు ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న సీఎల్ఆర్ సిబ్బంది పదోన్నతి ఎన్ఎంఆర్ లకు పెరిగిన జీతభత్యాలు యధావిధిగా ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో అమృత పథకంలో మంచి నీటి చెరువు ఆధునీకరణకు సంబంధించి డిపిఆర్ తయారుచేసి క్రేంద్రంకు పంపాలని కోరడం జరిగింది అన్నారు. స్థానికంగా నిర్మాణం జరుగుతున్న ఇంజనీరింగ్ కళాశాల, ఆయుష్ ఆసుపత్రి, కనకాల పేట లోని ఇండోర్ స్టేడియం లను సందర్శించి నిధులు విడుదల చేయాలని ప్రజా పనుల శాఖ ఎస్ఈ,సి ఈలను కోరినట్లు మల్లాడి తెలిపారు.

ఘనంగా పైల శిరీష 12వ వర్ధంతి

పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామం బి.సి కాలనీ లో వై.సి.పి నాయకులు పైల (టి.వి) అప్పారావు కుమార్తె పైల శిరీష 12 వ వర్ధంతి సందర్భంగా బి.సి కాలనీ లో గత కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న జోరిగల జోగిరాజు కుమారుడు జోరిగల ప్రేమ్ కుటుంబానికి 2నెలలకు సరిపడా నిత్యావసర సరుకు లను వై.సి.పి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు ,పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడుల చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ ఉప సర్పంచ్ బండారు రామరావు, వార్డు మెంబెర్లు పోతల అప్పలనాయుడు, పైల హరీష్, వై.సి.పి నాయకులు రొంగలి గంగరాజు, చీపురుపల్లి అప్పా రావు, రొంగలి అప్పారావు, ఎం.డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ భద్రతా దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచ భద్రతాదినోత్సవం సందర్భంగా మండలంలోని, చిప్పాడ దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం పలు అవగాహనా కార్య క్రమాలు నిర్వహించారు. కర్మాగార శాఖ ఇన్స్పెక్టర్ పి.చిన్నారావు ఆధ్వర్యంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే యువత,సచివాలయం సిబ్బంది, మత్స్యకారులను వివిధరకాల గ్రూప్ లుగా తయారుచేసి కర్మాగార సందర్శన ఏర్పాటు చేసారు.

కర్మాగారంలో ప్రమాదాలను నివారించేందుకు తీసుకుంటున్న చర్యలు, విపత్తుల సమయంలో కర్మాగారంలో నిర్వహించే నష్టనివారణ చర్యలను, ప్రమాదం ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్ ను నిర్వహించారు. అనంతరం దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.దేవేందర్ రావు మాట్లాడుతూ కర్మాగారంలో ప్రతీ కార్మికుడికి ,ఉద్యోగికి భద్రత పై అవగాహన కలిగించామనీ అన్నారు. ప్రమాదాల విషయంలో ప్రతీ ఉద్యోగి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పి.చిన్నారావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో భద్రతపై డెమో చేయడం ఇదే మొదటిసారనీ, అనేక కంపెనీలు దివీస్ వేసిన బాటలో పయనించాలనీ తెలిపారు. కంపెనీ వారికే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో నివశించే ప్రజలకు సైతం కంపెనీ చేపడుతున్న భద్రత వాటి ప్రమాణాలు తెలిసేలా ప్రదర్శనలు నిర్వహించడం అభినందించ దగిన విషయమనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ లు వై.ఎస్ కోటేశ్వరరావు,ఎజిఎం చంద్రశేఖర్, ప్రసాద్,కార్పోరేట్ సామాజిక భద్రత అధికారి ఇ.ఎస్ నాగరాజు,భద్రతా విభాగం సిబ్బంది, వివిధ పంచాయతీల ప్రజలు పాల్గొన్నారు.

కాలుష్య సమస్య నుంచి కాపాడండి

గాజువాక :(విజయభాను న్యూస్): కాలుష్య సమస్య (బొగ్గు బూడిద నుండి) మా ప్రాణాలు కాపాడాలని కోరుతూ 64 వార్డు లో ఉన్న నాలుగు గ్రామాల ప్రజలు వెంకన్న పాలెం, యాత పాలెం, కొంగ పాలెం, అరుణ చిన అప్పారావు కాలనీ గ్రామాల ప్రజలు 64 వార్డు వైసీపీ ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరావు ఆద్వర్యంలో గురువారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, వైసీపీ గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించారు. ప్రధానంగా ఈ నాలుగు గ్రామాలకు కూత వేటు దూరంలో బొగ్గు బూడిద నిల్వలు యార్డ్ లు ఎర్పాటు చేశారని, యార్డ్ లలో పాటు, బొగ్గు క్రషింగ్ మెషీన్ లు ఎర్పాటు చేసి భూడిధల చేయడం వలన ఈ యాష్ వచ్చి గ్రామాల పై పడుతుందని, దీని వలన ప్రజలు రోగాల భారిన పడుతు ప్రాణాలు కోల్పోతున్నరని తెలిపారు. ఇటీవల కాలంలో ఎక్కువగా. అనారోగ్యం ఉండడం వలన పరీక్షలు చేయించగా కాలుష్య సమస్య బయటకు వచ్చిందని, దీని వలన ఇటీవల నాలుగేళ్ల చిన్నారి మృత్యువాత చెందిందని విలపించారు. గత కొన్ని ఏళ్లుగా ఈ సమస్య ఎదుర్కొంటు న్నామని తెలిపారు. మా నాలుగు గ్రామాల ప్రజలు ఏ సమస్య వచ్చిన మీ దగ్గరకే వస్తుంటామని ఆ సమస్య పరిష్కరిస్తూ ఉంటారని, అలాగే ఈ సమస్య ను కూడా పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వెంకన్న పాలెం, ధర్మాల శ్రీనివాసరావు, ధర్మాల అప్పల రెడ్డి, తిప్పల గోపి, ధర్మాల వెంకట రెడ్డి, కొంగపాలెం ధర్మాల హరీష్, కాకి సోమ రెడ్డి, కుమార్, ప్రసాద్ రెడ్డి, యాత పాలెం సంపంగి అప్పల నాయుడు, పితాని అన్నవరం, అరుణ చిన అప్పారావు కాలనీ సింహాచలం, అప్పన్న, అప్పారావు, కొంగ పాలెం గిందేసి అప్పల రెడ్డి, శ్రీను నాలుగు గ్రామాల ప్రజలు, మహిళలూ, యువకులు తది తరులు పాల్గొన్నారు.

నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

జివియంసి 35వవార్డు వైయస్ఆర్సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

35వవార్డు రెండు నీటి బోరులు ప్రారంభం

విశాఖపట్నం (విజయభాను న్యూస్): 35వ వార్డు పరిధిలో మండువేసవి రాబోయే ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా వాటర్ సమస్య నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు గౌరవ నగర మేయర్ గోలగని హరి వెంకట కుమారి నగర జివి యంసి కమిషనర్ ఆశీస్సులతో 35 వ వార్డులో 2 నీటి బోరు లు గురువారం ఓపెన్ చేసి పేద వాళ్ళందరికీ కూడా నీటి ఎద్దడి లేకుండా అందరికీ అందు బాటులో ఉండే విధంగా నీటి బోరు లు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 35 వ వార్డు వైఎస్ఆర్సిపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొని జయ ప్రదం చేశారు. అలాగే విల్లూరి భాస్కరరావు మాట్లాడుతూ ప్రపంచంలో నీటిని వృధా చేయకుండా ఉడేందుకు మనం చూసుకోవాలి అని ఒక చుక్క నీరు కూడా మనం తయారు చేయలేమని చెప్పి ఆయన పిలుపునిచ్చారు. అలాగే నీరు వృధా చేయకుండా ప్రతి ఒక్కరు కూడా నీరు వృధా చేయకుండా ప్రతి ఒక్కరు కూడా సామాజిక బాధ్యతగా వ్యవహరించాలి బాధ్యతగా వ్యవహరించాలి అని ఆయన పిలుపునిచ్చారు.

మీ సేవలో మీ సోదరుడు మీ సేవకుడు విల్లురీ భాస్కర రావు 35వ వార్డు వైసీపీ కార్పొరేటర్ జివిఎంసి.

వరుస ఘటనలతో మహిళల్లో భయాందోళన

- మహిళా హోంమంత్రి వున్నా మహిళలకు రక్షణ లేదు
- సీఎం జగన్ అస్తవ్యస్త పాలనతో రాష్ట్రంలో ఏమి జరుగుతుందో అర్థం కావడంలేదు
- మహిళలపై దాడులను ఖండించాల్సింది పోయి జగన్ జపం చేయడం సిగ్గు చేటు
- మానవ మృగాల పై కఠిన చర్యలు తీసుకోవాలి
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోడి అరుణ

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : విజయవాడలో అత్యాచార ఘటన మరువక ముందే గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో యువతిని సామూహికంగా అత్యాచారం చేసి హత్య చేయడం దారుణం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోడి అరుణ పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్త పాలనతో రాష్ట్రంలో ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. వరుస సంఘటనలతో మహిళలు భయందోళనలు చెందుతున్నా ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో హోమ్ మంత్రి మహిళ అయ్యినప్పటికి మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అత్యాచారానికి పాల్పడి యువతిని హత్య చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యకు ముందు తిరుపతమ్మపట్ల అత్యంత పాశవికంగా ప్రవర్తించినట్లు ఆమె శరీరంపై ఉన్న గాయాలను బట్టి అర్థమవుతోందని, ఇటువంటి వారిని క్షమించకూడదని నిందితులకు కఠినశిక్ష పడేలా చేయడం ద్వారా మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మరో పక్క ఉన్నత పదవుల్లో వున్న గోలగాని హరి వెంకట కుమారి, జె సుబద్ర, శోభ స్వాతి లు మహిళలు పై దాడులు చేసిన ఎంత మంది పై వైసిపీ ప్రభుత్వం చర్యలు తీసుకున్నారో చెప్పి మాట్లాడి ఉంటే బాగుంటుందని హితవు పలికారు. మహిళలపై దాడులు జరుగుతుంటే ఖండించాల్సింది పోయి జగన్ జపం చేస్తూ రాజకీయాలు చేయడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో మహిళలకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ విరుచుకుపడ్డారు. ఒక ఛాన్స్ ఇచ్చి తప్పు చేశామని ప్రజలు మధనపడుతున్నారని మరోసారి చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తే తెలుగు మహిళలు ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

జగనన్న విద్యాదీవెనకై వేలిముద్ర కోసం విద్యార్థులు ఇక్కట్లు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జగనన్న విద్యాదీవెన డబ్బులు కోసం సచివాలయంలో వెలి ముద్ర వేయడానికి వచ్చి విద్యార్థులు, సర్వర్ మొరాయించడంతో తిప్పలు పడుతున్నారు. మూడు రోజుల నుండి ఇదే పరిస్థితి చోటుచేసుకుండడంతో విద్యార్థులు కళాశాలలకు వెళ్ళడం మాని సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఉదయం నుండి సచివాలయం లో ఉండి సర్వర్లు మొరాయించడంతో వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు.

విజయభాను సంపాదకీయం

పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావెట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

విశాఖ పర్యటనకు చేరుకున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి ని విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా నగర ప్రథమ మహిళా హోదాలో స్వాగతం పలుకుతున్న మహా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, చిత్రంలో ఎమ్మెల్యే అభిఫ్‌రాజ్

కళాకారులు అందరినీ ప్రోత్సహిస్తాం

- రాష్ట్రంలో కళాకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు
- రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి విశేష కృషి
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన శాఖల మంత్రి రోజా

అమరావతి (విజయభాను న్యూస్) : రాష్ట్రంలోని కళాకారులకు గుర్తింపు కార్డులు అందించేందుకు నిర్ణయించినట్లు ఏపీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన శాఖల మంత్రి రోజా చెప్పారు.కళాకారులను ఎవ్వరినీ వదిలిపెట్టకుండా అందరినీ ప్రోత్సహించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విదేశీ పర్యాటకులను పరిచయం చేసేందుకు తానే ప్రత్యేక అంబాసిడర్‌గా వ్యవహరిస్తానని పేర్కొన్నారు. గురువారం ఉదయం అమరావతి సచివాలయం రెండో బ్లాక్‌లో పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల అధికారులతో మంత్రి సమీక్ష జరిపారు.

రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను నిత్యం సందర్శించడం ద్వారా అక్కడి సమస్యలను తెలుసుకుంటానని, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి రోజా తెలిపారు. రాష్ట్రంలో పర్యాటర రంగ అభివృద్ధికి ఇప్పటికే ప్రారంభించిన వివిధ ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని కళాకారులకు గుర్తింపు కార్డులు అందివ్వడానికి సంబంధించి మార్గదర్శకాలను రూపొందించి జిల్లా కలెక్టర్లకు తెలియజేయాలని మంత్రి రోజా సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితోపాటు క్రీడలు, క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకంటామని చెప్పారు.

సీఎం జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ యువ నాయకుడు ప్రవీన్

పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి: చతుర్దశి రా.12.44; రేవతి రా.6.49; ఉ.వ.6.34ల 8.12.

శుక్రవారం 29-04-2022

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయోసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

సీఎం జగన్ ఆలోచనల వాస్తవరూపమే జాబ్ మేళాలు

జాబ్ మేళాల ద్వారా 30,473 మందికి ఉద్యోగాలు లభించాయని, అదే స్ఫూర్తితో మే 7, 8 తేదీల్లో గుంటూరులోనూ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగార్థులు తమ వివరాలను వైఎస్సార్ జాబ్ మేళా వెబ్ సైట్ లో తక్షణమే నమోదు చేసుకోవాలని కోరారు. తిరుపతి, విశాఖపట్నంలలో నిర్వహించిన జాబ్ మేళాలలో ఎంపికైన అభ్యర్థులు రూ.15 వేల నుంచి లక్ష వరకు వేతనాలు పొందారని గుర్తుచేశారు. గుంటూరు జాబ్ మేళాకు ఇప్పటికే 44 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, వివిధ రంగాలకు చెందిన 148 కంపెనీలు పాల్గొననున్నాయని అన్నారు. సమాజం ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందేందుకు పర్యావరణ పరిశుభ్రత అత్యంత ప్రాముఖ్యమైనదని, ఆరోగ్యమైన ఆంధ్రప్రదేశ్ నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన పారిశుద్య నిర్వహణ కోసం ఇంటింటా చెత్తసేకరణకు 2 కోట్ల చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్నారని, చెత్తను తరలించేందుకు 5500 ట్రాక్టర్లు అందుబాటులోకి తేనున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో సామాజిక మరుగుదొడ్లు నిర్మించనున్నారని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎల్లప్పుడూ నగదు అందుబాటులో ఉండే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల్లోనే ఏటీఎంలను ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు . ప్రభుత్వ పిలుపు మేరకు యూనియన్ బ్యాంక్ పైలట్ ప్రాజెక్టుగా జిల్లాకో ఆర్బీకే వద్ద ఏటీఎంలు ఏర్పాటు చేసిందని అన్నారు. వీటి పనితీరు పై అధ్యయనం చేసిన బ్యాంకు అధికారులు సత్ఫలితాలు వస్తున్నట్లు గుర్తించారని తెలిపారు. రోజుకు 50 నుంచి 100 మంది ఏటీఎం సేవలు వినియోగించుకుంటున్నారని, ప్రతిరోజూ రూ.3 లక్షలకు పైగా విత్ డ్రా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.

టెన్త్ పరీక్ష పేపర్ల లీకేజీ అవాస్తవం

ఒక సంఘటన జరిగింది. ఈరోజు కొన్ని ఛానల్స్‌లో కొన్ని పుకార్లు వచ్చాయి. నంద్యాలలోని ఒక స్కూల్‌లో సిబ్బంది పేపర్‌ను క్లర్క్ ఫోటో తీశాడు. 9:30 గంటలకు పరీక్షలు ప్రారంభమైన తర్వాత 9:45కు ఫోటో బయటికి వచ్చింది. కొందరి టీచర్ల ప్రమేయంతో ఓ క్లర్క్ ఫోటోలు తీసి పంపించారు. విషయం తెలియగానే జాగ్రత్తపడ్డాం. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఫోటో బయటికి వస్తే లీక్ ఎలా అవుతుంది. బాధ్యులపై చర్యలకు ఆదేశించాం చర్యలు తీసుకున్నాం. ఈ రోజు కూడా 9:45 గంటలకు ఏబీఎన్ ఛానల్‌లో స్క్రోలింగ్ వచ్చింది. సరుబుజ్జిలి మండలంలో జరిగినట్లు తెలియగానే ఎంక్వైరీ చేశాం. నిన్న కానీ, ఈరోజు కానీ ఎక్కడా పేపర్ లీక్ కాలేదు. కొందరు దురుద్దేశంతోనే ఇలా చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల వాళ్లకేమొస్తుంది. నారాయణ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ గిరిధర్, ఎన్నారై స్కూల్ సుధాకర్‌ను అరెస్ట్ చేశాం. ఈ స్కూళ్ల పేర్లే ఎందుకు బయటికి వస్తున్నాయో అందరూ గమనించాలి. చిన్న ఇబ్బందులు కూడా తలెత్తకూడదని పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశాం. దుష్ప్రచారం చేయడం వల్ల ఆ పేపర్లు, టీవీలకు వచ్చే లాభమేంటో చెప్పాలి. ఈ ఏడాది నుంచి కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. 24 పేజీల బుక్‌ను ప్రత్యేకంగా పరీక్ష రాసే విద్యార్థులకు ఇచ్చాం. కానీ బడ్డీ కొట్లో ఆన్సర్ షీట్లు దొరికాయని తప్పుడు ప్రచారం చేశారు. 6 లక్షల మంది విద్యార్థులను మనోవేదనకు గురిచేస్తున్నారు. దొంగ ఎప్పుడూ పోలీస్ కంటే తెలివిగా ఉంటాడు. అందుకే ఏచిన్న పొరబాటు కూడా లేకుండా మేం జాగ్రత్తలు తీసుకున్నాం.

శిక్షలు పడుంటే భయం పుట్టేది

తలపిస్తోందన్నారు. అత్యాచారాలు, హత్యలతో బరితెగించిన నిందితులను ప్రభుత్వం చూసీచూడనట్లు వదిలేస్తోందని లోకేశ్ మండిపడ్డారు. అందువల్లే నేరగాళ్లు చెలరేగిపోతున్నారని ఆక్షేపించారు. వైకాపా పాలనలో ఇప్పటి వరకు 800 మందికి పైగా మహిళలపై అఘాయిత్యాలు జరిగాయన్నారు. వీటికి పాల్పడిన మానవ మృగాళ్లలో ఒక్కరికైనా శిక్ష పడి ఉంటే వారికి భయం పుట్టేదని లోకేశ్ ఓ ప్రకటనలో అన్నారు.

ఏలయన్స్ సంస్థచే చల్లని మజ్జిగ పంపిణీ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఏలయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా వన్ టౌన్ దక్షిణ షిర్డీసాయి ఆలయం ముందు భక్తులకు పాదచారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో సంస్థ అధ్యక్షులు ఎస్.సోమరాజు, కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ సిహెచ్ కృష్ణమూర్తి, కె,మధుబాబు, చంద్ర శేఖర్, వరిగాల పండు, షిరిడి సాయి ఆలయ అధ్యక్షులు నూకేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ని విశాఖ సర్క్యూట్ హౌస్ లో ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరాంధ్ర జిల్లాల యాత,శెట్టిబలిజ నాయకులు, విశాఖపట్నం వైఎస్ఆర్సిపి పార్లమెంటరీ జాయింట్ సెక్రెటరీ కండి పిల్లి శ్రీధర్,పుడిమడక ఎంపీటీసీ పోలవరపు పారి నాయుడు, స్టేట్ యూత్ సెక్రెటరీ జార్జ్ నాని, శీరపు వంశీ రెడ్డి తదితరులు

శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

అల్లూరిజిల్లా. (విజయభాను) : హుకుంపేట మండలం బాకురు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి జాతర మహోత్సవం జరిగింది ఈ సందర్భంగా బాకురు సర్పంచ్ బాకురూ వెంకటరమణ రాజు తెలుగుదేశం పార్టి నాయకులు కార్యకర్తలు అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గారికి దుస్సాలవతో సన్మానం చేసిన అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామినీ దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి ఆశీస్సులు ప్రజలందరి మీద వెళ్ళువెలల ఉండాలనీ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండి ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగ ఉండాలని కోరుకున్నారు అదే విధంగా నన్ను శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి జాతర మహోత్సవంలో భాగస్వామ్యాలు చేసి మీలో ఒక సభ్యుడిగా చేసినందుకు చాలా ఆనందంగా ఉందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు,మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఆండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, పెదబయలు మండల ఉపాధ్యక్షురాలు సూర్యకాంతం, మండల మహిళ అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ,అరుకు నియోజకవర్గం ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బేటి శివసాగర్ ఐటీడీపి మండల అధికార ప్రతినిధి మజ్జి శివ మానస్,టీడిపి నాయకులు తాంగుల మహేష్, అచ్చిబాబు, త్రినాథ్, రవి,మోహన్, రామరావు స్వామి, మురళి,రాజు తదితరులు పాల్గొన్నారు

శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు

ములగాడ : (విజయభాను న్యూస్): పారిశ్రామిక ప్రాంతం మల్కాపురంలో వేంచేసిన గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారిని విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు గురువారం దర్శించుకున్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి సత్యనారాయణ గారు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులతో వారి ఇంటి వద్ద అల్పాహారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెదేపా 61వార్డ్ అధ్యక్షులు మజ్జి సోమేష్ ,సర్వసిద్ధి శ్రీలక్ష్మీ ,జోజి ఇతర నాయకులు పాల్గొన్నారు.

వేములవలసలో ఉచిత మెడికల్ క్యాంప్

ఆనందపురం (విజయభాను న్యూస్) : భీమిలి నియోజవర్గం అనంధపురం మండలం వేములవలస గ్రామంలో మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణం రావు ఆధ్వర్యంలో రాయల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ద్వారా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మందికి వివిధ తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకుడు వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు హాజరై మాట్లా డుతూ మండలంలో ఉన్న మారుమూల గ్రామాలకు ఈ వైద్యుల ద్వారా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవాలని రాయల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ సూపర్ స్పెషా లిటీ మేనేజింగ్ డైరెక్టర్ బంటుబిల్లి లక్ష్మణ రావు, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ బ్రహ్మాజీ, ధనలక్ష్మి ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు జిల్లా. విజయ భాను. పాడేరు. సొంత ఇంటితో జీవితానికి భరోసా, సామాజిక హోదాలోభాగంగా, సబ్బవరంమండలం, పైడివాడ అగ్రహారంలో లక్షా 24వేల 581 కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారిని ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పీడిక రాజన్నదొర మరియు అరకు పార్లమెంటు సభ్యులు గొడ్డేటి మాధవితో పాటుగా మార్యాధ పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసిన వైయస్సార్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు మరియు గౌరవ పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి.

శ్రీశ్రీశ్రీ రాసాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు (విజయభాను న్యూస్) : విశాఖపట్నం, రాజీవ్ నగర్, రాసాలమ్మ కోలనిలో భక్తులు కోరికలు తీర్చే శ్రీ శ్రీ శ్రీ రాసాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి మొక్కు తీర్చుకున్నఅల్లూరి సీతారామరాజు జిల్లా వై.ఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు పాడేరు శాసన సభ్యులు గౌరవ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మరియు ఏపీమెడికల్ కౌన్సిల్ మెంబర్ తమర్భ నర్సింగరావు రాసాలమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతోగడపాలని కోరుకున్నారు.ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటి చైర్మన్ నెల్లూరి శ్రీను గారు ఉత్సవ కమిటి అధ్యక్షులు బండారు శ్రీను ఎరియు ఉత్సవ కమిటీ సభ్యులు పసగాడ మూర్తికిముడు బాబులుదొర, కటారి సత్యం నాయుడుగొల్లి మోహన్, మరియు ఆలయ కమిటీ ఉత్సవ కమిటి వారు ఘనంగా స్వాగతం పలికారు.

మాజీమంత్రి బండారు హౌసు అరెస్టు

పరవాడ (విజయభాను) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామంలో మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి నివాసం వద్ద బండారు సత్య నారాయణమూర్తిని గురువారం పరవాడ పోలీసు వారు రమేష్ ఎస్ఐ వారు సిబ్బందితో కలిసి బండారు సత్య నారా యణ మూర్తి ని హౌస్ అరెస్ట్ చేశారు.

30న మాజీ సర్పంచ్ అప్పల శ్రీరాములు వర్ధంతికి ఏర్పాటు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : మండలంలోని బాలారం నకు చెందిన దివంగత టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ అప్పన శ్రీరాములు, అతని సోదరుడు అప్పన రమణాజీల ప్రథమ వర్ధంతిని ఈ నెల 30న నిర్వహించేందుకు టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది కరోనా బారిన పడి ఒకే ఇంటికి చెందిన ఇద్దరు అన్నదమ్ములైన అప్పటి బాలారం సర్పంచ్ అప్పన శ్రీరాములు, అతని సోదరుడు అప్పటి రమణాజీలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల 30న బాలారంలో భారీ సంతాప సభ నిర్వహణకు టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరు కావాలని కోరారు.

వ్యవసాయ హబ్ గా శ్రీకాకుళం జిల్లా

రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్

శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలతో శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ హబ్ గా మారబోతుందని రాష్ట్ర శాసనసభాపతి పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి సెంటు భూమికి సాగునీరిందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వీటితో పాటు వ్యవసాయ పరిశోధన క్షేత్రం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఇది ఎంతో సంతోషకరమని అన్నారు. గురువారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశాన్ని శాసనసభాపతి నిర్వహించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా వంశధార-నాగావళి, వంశధార- బాహుద నదుల అనుసంధానంతో పాటు మడ్డువలస సెకెండ్ స్టేజ్ పనులు, పోలవరం సుజల స్రవంతి ద్వారా 70 వేల ఎకరాలకు సాగునీరు, పలు ఎత్తిపోతల పథకాల నిర్మాణాలతో వరి దిగుబడిలలో జిల్లా త్వరలోనే దేశంలోనే అగ్రగామిగా మారనుందని చెప్పారు. ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలంలో వ్యవసాయ పరిశోధన క్షేత్రం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అయితే దీనికి విశాలమైన స్థల సేకరణ అవసరమని, పెద్దపేటలో విత్తన క్షేత్రం 108 ఎకరాల స్థలంలో ఉందని ఇక్కడ శాస్త్రవేత్తలు, అధికారులందరూ ఉంటారని, దీనిలో కొంతభాగం వ్యవసాయ పరిశోధన క్షేత్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు శరవేగంతో ప్రతిపాదనలు సమర్పించారన్నారు. గతంలో విశాఖపట్నం జిల్లా వెంకుపాలెం ప్రాంతంలో మంజూరైనప్పటికీ ఇంతవరకు ఎటువంటి పనులు జరగకపోవడంతో ఇక్కడ ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో ఉద్యానవన ప్రాంత పరిధి, స్థల సేకరణ, వ్యవసాయ పరిశోధన క్షేత్రం వంటి పలు అంశాలను పరిగణలోకి తీసుకొని ముఖ్యమంత్రి మన జిల్లాలో మంజూరుచేయడం హర్షనీయమని అన్నారు.

బూర్జ మండలంలో ఏకలవ్య పాఠశాలను ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉందని, అది కూడా రెండు మూడు రోజుల్లో మంజూరుకావచ్చని పూర్తి విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేసారు. పొందూరు మండలంలో బి.సి.రెసిడెన్షియల్ స్కూల్ ఇప్పటికే మంజూరైందని, ఫైనాన్స్ క్లియరెన్స్ కూడా అయిపోయిందని పొందూరులో భవనాల నిర్మాణం కొరకు స్థలం కూడా 12 ఎకరాల వరకు సేకరించడం జరిగిందన్నారు. ఇప్పటికే వెటర్నరి పాలిటెక్నిక్ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల, తొగరాం మరియు పొందూరు, బి.సి.రెసిడెన్షియల్ స్కూల్, పొందూరు మంజూరైన సంగతిని సభాపతి గుర్తుచేసారు. వీటన్నింటికి కలెక్టర్ గారు ఇప్పటికే ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని, కొత్తగా వచ్చిన అన్ని ప్రతిపాదనలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు.

ఆమదాలవలస మండలం తాళ్లవలసలో మహాత్మా జ్యోతిభాపూలే బాలికల ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా మార్పుచేసేందుకు ప్రతిపాదనలు వచ్చినట్లు చెప్పారు.

రహదారి ప్రమాదంలో చనిపోయిన కొర్ర జయ కుటుంబానికి

పోలీసువారు ఆర్థిక సహాయం అందజేత

ఎగువశోభ గ్రామ సచివాలయంలో పోలీస్ గా విధులు నిర్వర్తి స్తున్న కొర్ర జయ, రహదారి ప్రమాదంలో చనిపోయినందున ఆమె కుటుంబానికి అనంతగిరి పోలీసువారు అందించిన ఆర్థిక సహాయం

అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి మండలంలో గలఎగువసోభగ్రామసచివాలయంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వర్తిస్తున్న కోర్రా జయ, భర్త ప్రధాని సురేష్ కుమార్ అను ఆమె బుధవారం ప్రమాదవశాత్తూ రోడ్ ఏక్సిడెంట్ లో మరనించినందున అరకు ఏరియా ఆసుపత్రి వద్ద పోస్ట్ మార్టం చేయించి, అనంతగిరి పోలీస్ స్టేషన్ తరుపున దహన సంస్కరణల నిమిత్తం అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి,డి,బాబు చేతులమీదుగా రూ.10,000/లు వారి రక్త బంధువులకు అందజేయడం జరిగింది, ఈకార్యక్రమంలో అనంతగిరి సబ్ఇన స్పెక్టర్ ,కె,రాము, పాల్గొన్నారు.

డిజిటల్ మాధ్యమంలోనూ టీడీపీ సభ్యత్వం నమోదు

- 50వ వార్డులో జోరుగా ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు
- దేశంలో ఏపార్టీ చేయలేనంత సాంకేతికతతో సభ్యత్వ నమోదు
- కార్యకర్తలకు అండగా టిడిపి
- 50వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు సనపల వరప్రసాద్

మాధవధార (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ఉత్తర నియోజకవర్గం 50వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ వార్డ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు.సభ్యత్వ నమోదుపై రూపొందించిన ఓ ప్రత్యేక వీడియోను ఈ సందర్భంగా వరప్రసాద్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వరప్రసాద్ ముందుగా గ్రామ పార్టీ నేతల ద్వారా సభ్యత్వం నమోదు చేసుకున్నారు.స్వయంగా రూ.100 చెల్లించి పార్టీ సభ్యత్వ పత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఈ దఫా డిజిటల్ మాధ్యమంలోనూ టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారు. వాట్సాప్, టెలిగ్రామ్ టీడీపీ యాప్ ద్వారా సభ్యత్వం పొందే అవకాశం పార్టీ కార్యకర్తలు అభిమానులకు కల్పించారని అన్నారు.100 రూపాయలు చెల్లింపు ద్వారా పార్టీ సభ్యత్వం పొందే అవకాశమిచ్చారు. సభ్యత్వం కార్డు పొందిన వారికి రూ. 2 లక్షల బీమా సౌకర్యాన్ని తెలుగుదేశం కల్పించిందని అన్నారు.దేశంలో ఏపార్టీ చేయలేనంత సాంకేతికతతో సభ్యత్వ నమోదును చేస్తున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.వార్డులో తిరిగి సభ్యత్వాన్ని నమోదు చేసేలా కార్యకర్తలు ముందుండాలి అని పిలుపునిచ్చారు.పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరూకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వార్డులో ఉత్సాహంగా పెద్ద ఎత్తున్న కార్యకర్తలు సమక్షంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో సనపల రామచంద్ర రావు,యండ ధాత్రి,అప్పలనాయుడు,మన్యపురి శ్రీనివాస్, అజయ్, నాగన్న, నంబళ్ల సత్యనారాయణ, శేఖర్,బంగారయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జమ్ము ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయం విశాఖపట్నం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ సమక్షంలో, సుంకు వెంకటేశ్వరరావు అధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పెద్ద పదవులు వదిలి జనసేన పార్టీ లోకి రావడం చాలా ఆనందంగా అనిపించింది జనసేన లో అడుగు పెడుతూ సామాన్య కార్యకర్తగా జన సైనికుడిగా అడుగుపెట్టాలని ఆదినారా యణ ఆలోచన చాలా అద్భుతమైనది. అందుకు మేము హృదయపూర్వక ధన్యవాదాలు మరియు స్వాగతం పలుకుతున్నాం. మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు లోబడి ఆయన ఆలోచనలతో ఏకీభవించి మనస్ఫూర్తిగా నడుచు కుంటానని జమ్ము చెప్పడం అభినందనీయం ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు స్టేట్ డాక్టర్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, అన్నం సతీష్, డాక్టర్ మురళి మోహన్, ఆధాడ మోహన్, రవి, రమేష్ రాజు, విజయనగరం మరియు చీపురుపల్లి నియోజకవర్గ నాలుగు మండలాల జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనధికార మందుల నిల్వకు జైలు శిక్ష

శ్రీకాకుళం : జిల్లాలో అనధికార మందుల నిల్వ చేసేవారికి జైలు శిక్ష తప్పదని జిల్లా ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకులు యం.చంద్రరావు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. ఔషధ చట్టం, 1940 నిబంధనలు అతిక్రమించినందుకు బగాది కూర్మినాయకులు అనే ముద్దాయికి ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు ముప్పై వేల రూపాయల జరిమానాను టెక్కలి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు విధించిందని స్పష్టం చేసారు. 2018 సం.లో లైసెన్సులు లేకుండా మందులు నిల్వ ఉంచి అమ్ముతున్నారని సమాచారం మేరకు అప్పటి పాలకొండ, శ్రీకాకుళం, టెక్కలి డ్రగ్స్ ఇన్ స్పెక్టర్లు కూన కళ్యాణి, ఎ.కృష్ణ, ఎ.లావణ్య ఆకస్మికంగా తనిఖీ చేసి సదరు బగాది కూర్మినాయుకులు నిల్వ ఉంచిన మందులను స్వాధీన పరచుకొని టెక్కలి కోర్టులో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయడం

అభినందనీయం

- ఐ.హెచ్.ఆర్.ఏ.ఐ ఆధ్వర్యంలో డాక్టర్ గొండు సీతారాం కి ఘన సన్మానం

మాధవధార (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం "ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల కమిషన్" సభ్యులుగా నియమింపబడిన సిఆర్పిఎఫ్ రాష్ట్ర కన్వీనర్, బాలల హక్కుల పరిరక్షణ సారథి డాక్టర్ గోండు సీతారాం ని ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామమోహన్ రావు మాట్లాడుతూ గొండు సీతారాం బాలల హక్కుల పరిరక్షణ కోసం గత రెండు దశాబ్దాలుగా చేస్తున్న కృషి, వారి యొక్క నిబద్ధత ను కొనియాడారు. ఈ సందర్భంగా చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యుడిగా సీతారామ్ ని నియమించినందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధిపతి తమ్మినేని సీతారాం కి "అంతర్జాతీయ మానవహక్కుల సంఘం" తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు మరియు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, విజయభాను దినపత్రిక బ్యూరో చీఫ్ చిన్నబాబు సనపల, మాజీ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పొన్నాడ అప్పారావు మాస్టారు, , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల అధ్యక్షులు, విశాఖపట్నం పుర ప్రముఖులు హాజరై డాక్టర్ గుండు సీతారాం సేవలను కొనియాడారు. చివరగా సన్మాన గ్రహీత డాక్టర్ గొండు సీతారాం మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ బాధ్యతను త్రికరణశుద్ధితో నిర్వహించి బాలల హక్కుల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానని వారి హక్కులను రక్షించడంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు, అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం మానవ హక్కుల పరిరక్షణకు, మానవ హక్కుల పట్ల సమాజానికి అవగాహన కల్పించడమే కాకుండా వాటి ఆవశ్యకతను తెలియజేయటానికి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా నిర్వహించాలి

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా నిర్వహించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. రాము పిలుపునిచ్చారు . గురువారం మండల సీఐటీయూ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు ప్రాణ త్యాగాల తో సాధించిన ఎనిమిది గంటలకు పని దినం మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం కార్మిక హక్కులు ,ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కోసం మరిన్ని పోరాటాలు చేయాలన్నారు .

పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు పెంచకుండా తాత్సారం చేస్తున్నారని వెంటనే బ్రాండిక్స్ , ఎస్ సి జెడ్ ,ఫార్మా పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనం 26,000 నెలకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె సోమునాయుడు , భవన నిర్మాణ కార్మికులు రాజాన అప్పలనాయుడు , కరణం బాబురావు ముఠా కార్మిక సంఘం నాయకులు పంచదార్ల రాజు , దాసరి ముసిలి నాయుడు నిర్వాసితుల సంఘం నాయకులు వీసం కనకరాజు తదితరులు పాల్గొన్నారు .

క్రిస్టియన్ సమస్యలపై సీఎం జగన్ కు మెమోరాండం

సబ్బవరం (విజయభాను న్యూస్) : సబ్బవరం మండలం , పైడివాడ అగ్రహారం లో ఉమ్మడి విశాఖ పట్నం లో 1.23 లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ ప్రారంభంత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డిని కలిసిన క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బోల్లవరపు జాన్ వెస్లీ పలు క్రైస్తవుల సమస్యల పట్ల చర్చించడం జరిగింది.

గతంలో సీఎం జగన్ ని కలిసినప్పుడు మెమోరాండ్ ఇవ్వడం జరిగింది ఆ సమస్యలను త్వరగా పరిష్కరించమని పర్సనల్ సెక్రటరీ రేవు ముత్యాల రాజు కు ఆదేశించి చెప్పడం జరిగింది.

పలు క్రైస్తవుల సమస్యలపైన జాన్ వెస్లీ చూపిస్తున్న శ్రద్ధ పట్ల జగన్ మోహన్ రెడ్డి జాన్ వెస్లీ ని శాలువాతో సత్కరించడం జరిగింది.

క్రిస్టియన్ సమస్యలు ఏవైనా ఉంటే సెక్రటరీ ముత్యాల రాజు ని కలిసి వివరించమని జాన్ వెస్లీ కి జగన్ మోహన్ రెడ్డి చెప్పడం జరిగింది.

బంగారు పతకానికి నిధి సమర్పణ

-సివిల్ ఇంజనీరింగ్‌లో రూ 3 లక్షలతో బంగారు పతకం ఏర్పాటు

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్య పి.ఎస్.ఎన్ రాజు పేరుతో బంగారు పతకాన్ని ఏర్పాటు చేశారు. ఆచార్య పి.ఎస్.ఎన్ రాజు వద్ద పిహెచ్‌డి చేసిన డాక్టర్ సౌజన్య వాణి తన గురువు పేరుతో ఈ పతకాన్ని ఏర్పాటు చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రతిభ కనబరచిన విద్యార్థికి బంగారు పతకాన్ని అందించాలని కోరుతూ ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌కు రూ 3 లక్షలు డి.డిని అందజేశారు.

సీఎం జగన్‌ను కలిసిన ఆటా ప్రతినిధుల బృందం

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్) ప్రతినిధులు సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి ఆటా తెలుగు మహాసభలకు ఆహ్వానించారు. వాషింగ్టన్ డీసీ జూలై 1 నుంచి 3 వరకు 17వ ఆటా తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సీఎం జగన్‌ని కలిసిన వారిలో ఆటా ప్రెసిడెంట్ భువనేష్ బూజల, ఆటా సెక్రటరీ, నార్త్ అమెరికాలో ఏపీ ప్రభుత్వ సలహాదారు హరిప్రసాదరెడ్డి లింగాల, ఆటా ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ సన్నీరెడ్డి, ఆటా అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ జయంత్ చల్లా ఉన్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లా (ప్రస్తుతం అనకాపల్లి జిల్లా) పైడివాడ అగ్రహారంలో ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు ఆనంతరం పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిసి కమిషన్ కి వచ్చిన వినతులు వాటి పరిష్కారాలు, రికమెండేషన్స్, తదుపరి కార్యాచరన ని ముఖ్యమంత్రికి వివరిస్తున్న బిసి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్.

చోడవరం శాసన సభ్యులు , అనకాపల్లి (జిల్లా) వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కరణం ధర్మశ్రీ నియమితులైన సందర్భంగా గురువారం వారి స్వగృహంలో మర్యాద పుర్వకంగా కలితసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వీకే పీసీపీఐఆర్
(యు డి ఏ) చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మరియు సబ్బవరం మండల వైస్ ఎంపిపి చొక్కాకుల గోవింద.

గవర్నర్ బిశ్వభూషణ్‌ను కలిసిన సీఎం జగన్ దంపతులు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ హరిచందన్ దంపతులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, భారతి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం రాజ్ భవన్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా, ఇతర అధికారులు స్వాగతం పలికారు. గవర్నర్, సీఎంల మధ్య దాదాపు గంటకు పైగా జరిగిన భేటీలో విభిన్న అంశాలు చర్చకు వచ్చాయి. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై లోతుగా సమాలోచించారు. కొత్త జిల్లాల వ్యవస్థతో పాలన ప్రజలకు మరింత చేరువయ్యిందని సీఎం గవర్నర్‌కు వివరించారు. నూతన జిల్లాలలో కార్యాలయాలు అన్ని ఒకే ప్రాంగణంలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తొలుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ హరిచందన్ దంపతులను ముఖ్యమంత్రి దంపతులు జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త, శాసన మండలి సభ్యుడు తలశిల రఘురామ్, ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి ముత్యాలరాజు, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతీ రాణా టాటా, రాజ్ భవన్ సంయిక్త కార్యదర్శి సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ మంత్రిని కలిసిన మేయర్ గొలగాని



విశాఖపట్నం(విజయంభాను న్యూస్) : ఏపీ రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ ను డిప్యూటీ మేయర్ సతీష్ తో కలిసి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఆయన్ను ఒక హోటల్ లో కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మంత్రి పదవి చేపట్టిన తరువాత ఆదిమూలపు సురేష్ విశాఖ రావడం ఇదే తొలిసారి కావడంతో నగరానికి చెందిన పలువురు ఆయన్ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి, సంబంధించిన పనులకు సహాయ సహకారాలు అందించాలని మంత్రిని కోరారు.ఈ చిత్రంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ తదితరులు.

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగనన్నను కలిసిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆయన తనయుడు మేకపాటి విక్రమ్ రెడ్డి.

ఇళ్లి పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం జగన్ చిత్రమాలిక

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికిపూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం గ్రామంలోఇళ్లుల కార్యక్రమంలో భాగంగా వైయస్.ఆర్. పార్కును ప్రారంభించి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

పైడివాడ అగ్రహారంలో గురువారం జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 20 మంది గృహ లబ్ధిదారులతో బృంద ఫోటో దిగారు. అనంతరం ఆయన లబ్ధిదారులను చిరు నవ్వుతో ఆప్యాయంగా పలకరించారు.

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, సబ్బవరం మండలం,పైడివాడ అగ్రహారంలో నవరత్నాలు పేదలందరికి ఇల్లు , ఇంటి పట్టాలు, ఇళ్లుమంజూరు పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వీకే పీసీపీఐఆర్ (యు డి ఏ) చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు.

సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం గ్రామంలో ఇళ్లస్థలాల పంపిణీకి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి లే అవుట్ లో నమూనా గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక లివింగ్ రూమ్, బెడ్ రూమ్, కిచిన్, టాయిలెట్, వరండా తో కలిపి సౌకర్యవంతంగా 300 చ.అ. స్థలంలో నిర్మించడంతో పాటు రెండు ఫ్యాన్లు, రెండు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. లబ్ధిదారులందరూ ఇదే నమూనాలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు.

అనకాపల్లి జిల్లా సబ్బవరం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ.

అనకాపల్లి జిల్లా,సబ్బవరం మండలం,పైడివాడ అగ్రహారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com